క్లుప్తంగా

ఎంఈఓపై చర్యలు తీసుకోండి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

కదిరి అర్బన్: మండలంలోని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నా పట్టించుకోని ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎస్‌యూఐ, పీఎస్‌ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు తహసీల్దార్ మురళీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేయడమే కాకుండా యూనిఫాం, పుస్తకాలు, స్టేషనరీ ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారన్నారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు ఎంఈఓ చెన్నకృష్ణను కోరినా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే ఈయనను ఇక్కడ నుంచి బదిలీ చేయాలని కోరారు. నాయకులు అరుణ్, ఉపేంద్ర, విజయ్, రాజేష్ పాల్గొన్నారు.

జాబ్ మేళా



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న కంపెనీ ప్రతినిధులు

కదిరి అర్బన్: స్థానిక ఎస్వీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. మేళాకు 10 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 285 మంది జాబ్‌మేళాకు హాజరుకాగా అందులో 165 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.స్మిత పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్లేస్‌మెంట్ అధికారి తేజ్‌కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కో ఆర్డినేటర్ నాగార్జున హాజరయ్యారు.

బాధితుడికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగళూరులో చికిత్స పొందుతున్న కారెడ్డిపల్లి బాషాకు శుక్రవారం వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బత్తల హరిప్రసాద్ రూ. 50 వేలు విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని సున్నపుగుట్టతండాలోనివాసం ఉంటున్న బాధితుని భార్యకు తమ కార్యకర్త ఫహాద్ ద్వారా అందించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నల్లచెరువు: రమణప్పగారిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఆంజనేయులు(38) రోడ్డు ప్రమాదంలో గాయపడి గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ నేత నాగేళ్ల రాజేంద్రనాయుడు శుక్రవారం రమణప్పగారిపల్లికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. దహన సంస్కారాలకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ఆదిమూర్తి, వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కో కన్వీనర్ సూర్యశేఖర్‌రెడ్డి, నాయకులు వెంకటరమణ(మెంబర్‌బాబు)చిన్నపల్లి హరి, లక్ష్మీనారాయణ, కళ్యాణ్, వెంకటరమణ, శంకర్, తిరుపాల్,బాబు, వేమన్న, రాఘవ, అంజి, నారాయణప్ప పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తనకల్లు: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. వివరాలు..అన్నమయ్య జిల్లా ఏసువారిపల్లికి చెందిన రమణ (50) రెండు రోజుల క్రితం మొలకలచెరువు వెళ్లడానికి మండలంలోని ఈదులవంక వద్దకు వచ్చాడు. అయితే అక్కడ గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రమణను చికిత్స కోసం మదనపల్లిలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గర్భిణులకు పండ్ల పంపిణీ



పండ్లు అందిస్తున్న వైద్యులు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని శివానగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం వైద్యులు గౌతమి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షుడు జగ్గా వేణుగోపాల్, డైరెక్టర్ రాంప్రసాద్ పండ్లు పంపిణీ చేశారు. బీఎస్‌ఆర్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు దాసరి లలితేష్, ఉక్కిసిల ఓబులేసు ఎడ్యుకేషన్ మెరిట్ టెస్ట్‌లో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించారు. ఈసందర్భంగా వారు అందించిన విరాళంతో పండ్లు అందజేశారు. సంస్థ సభ్యులు చిన్న తంబి చిన్నప్ప, మంజునాథ్, రామకృష్ణ, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ మహేష్



తాడిమర్రిలో రిటైర్డ్ వీఆర్వో నరసయ్యను సన్మానిస్తున్న అధికారులు



చెన్నేకొత్తపల్లి: రిటైర్డ్ వీఆర్ఓ సుబ్రహ్మణ్యంను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజా సేవలో రెవెన్యూ ముందంజ

ధర్మవరం అర్బన్: ప్రజలకు సేవ చేయడంతో రెవెన్యూ శాఖ ముందంజలో ఉంటుందని ఆర్డీఓ మహేష్ తెలిపారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూశాఖ అందించే సేవలు, భూమి కొలతల సామగ్రి, రికార్డులను ఎగ్జిబిషన్‌గా ప్రదర్శించారు. పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ, వారసత్వ మార్పులు, ఎన్‌ఓసి, ఇతర సేవలను వేగంగా, పారదర్శకంగా అందించేది రెవెన్యూ శాఖ అని ఆర్డీఓ తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రెవెన్యూశాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. అనంతరం సుదీర్ఘంగా రిటైర్డ్ హరిహరరావును శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆర్డీఓ కార్యాలయ ఏఓ ఖతిజున్ కుబ్రా, తహసీల్దార్ సురేష్‌బాబు, ఆర్ఐలు, వీఆర్వోలు, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

తాడిమర్రి: రెవెన్యూ డేను పురస్కరించుకుని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ అధికారులు, సిబ్బంది రిటైర్డ్ వీఆర్ఓ నరసయ్యను ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ భాస్కర్‌రెడ్డి, డీటీ శారద, సీనియర్ అసిస్టెంట్ దినేష్, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైందన్నారు. ఈ శాఖ ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి పూర్తి సమాచారం రెవెన్యూ శాఖ వద్ద నిక్షిప్తమై ఉంటుందన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది స్వీట్లు పంచిపెట్టారు. ఉద్యోగ విరమణ చేసిన వీఆర్‌ఓ సుబ్రహ్మణ్యంను సన్మానించారు.



మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డుంగావత్ రమేష్‌నాయక్ -నల్లమాడ

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

గాండ్లపెంట: నూతనంగా ఎన్నికైన వైఎస్సార్‌సీపీ మండల కమిటీ, అనుబంధ విభాగాల సభ్యులకు శనివారం మధ్యాహ్నం 2 గంటలకు కదిరి పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్ అహ్మద్, పార్లమెంటు పరిశీలకులు రమేష్‌రెడ్డి హాజరవుతారన్నారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

ప్రణాళికాబద్ధంగా తండాల అభివృద్ధి

తనకల్లు: తండాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తామని ఎంపీడీఓ రామానాయక్ అన్నారు. మండలంలోని ముండ్లవారిపల్లి తండాలో శుక్రవారం ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కింద దేవళంతండా (ముండ్లవారిపల్లితండా)ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 30వ తేది వరకు తండాలో ఇంటింటికి వెళ్లి పింఛను, రేషన్, సొంత ఇల్లు తదితర వివరాలను సేకరించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే తండాలో అన్ని రకాల మౌళిక వసతులను కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక, ఆర్థిక అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తండా వాసులతో కలిసి ర్యాలీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మునేనాయక్, కార్యదర్శి మజీద్, తండా వాసులు పాల్గొన్నారు.



తండాలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పశువుల దాణా సద్వినియోగం చేసుకోండి

బత్తలపల్లి: 50 శాతం సబ్సిడీతో అందిస్తున్న పశుదాణాను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ పశువైద్యశాల ఏడీ శ్రీనివాసులు, వైద్యాధికారి గుర్నాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలలో రైతులకు పశువుల దాణా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 కిలోల దాణా పూర్తి ధర రూ.1,110 కాగా, సబ్సిడీ పోను రైతులు రూ.555లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. పాడి రైతులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తాడిమర్రి: స్థానిక పశువైద్య కేంద్రంలో శుక్రవారం పశు వైద్యాధికారులు మహమ్మద్ యూనస్, గురునాథ్‌రెడ్డి రైతులకు సబ్సిడీ పశువుల దాణా పంపిణీ చేశారు. తొలిరోజు 160 మంది రైతులకు 160 (50 కిలోలు) సంచులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. క్రమం తప్పకుండా పశువులకు దాణా వేసినట్లు అయితే పశువులు, పాడి ఆవులు, గేదెలు బలంగా, పుష్టిగా తయారవుతాయన్నారు. నిడిగల్లు సర్పంచ్ వెంగమనాయుడు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు పశువుల దాణా అందిస్తున్న ఏడీ శ్రీనివాసులు, తదితరులు

ఏడీని కలిసిన 'జాప్' నేతలు



నూతన ఏడీని సత్కరిస్తున్న జాప్ నాయికులు

పుట్టపర్తి టౌన్: సమాచార, పౌరసంబంధాల శాఖ నూతన ఏడీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్‌రెడ్డి, పీఆర్‌ఓ మస్తాన్, ఏపీఎస్‌బీ ఓబుళరెడ్డిని జాప్(జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ) నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం ఏడీని శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. కార్యక్రమంలో జాప్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అనీల్‌కుమార్‌రెడ్డి, నాయకులు గోగుల చక్రపాణి, అమ్మినేని రాజేంద్రప్రసాద్, వెంకటేష్, ఆదినారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీఓగా వెంకటేష్ చౌదరి

ధర్మవరం రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీఓగా ఏలూరి వెంకటేష్ చౌదరి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటి ఎంపీడీఓ మమతాదేవి బదిలీపై వెళ్లారు. తాడిపత్రిలో పని చేస్తున్న వెంకటేష్ చౌదరి ఇక్కడికి వచ్చారు.

చెరువు మరమ్మతు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సింధూరరెడ్డి

పుట్టపర్తి టౌన్: బుక్కపట్నం, ఎనుములపల్లి చెరువు కట్టల మరమ్మతు పనులను ఎమ్మెల్యే సింధూరారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.13.43 లక్షలతో బుక్కపట్నం చెరువు కట్ట, రూ.2 లక్షలతో ఎనుములపల్లి చెరువు కట్టను మరమ్మతు చేయిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని చెరువుకట్టల మరమ్మతు కోసం రూ.కోటితో ప్రతిపాదనలు పంపామన్నారు. అనంతరం ఆమె అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల ఎస్సీ కాలనీలో పోలీసులు కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఆంజనేయులు అనే వ్యక్తిలో ఇంట్లో తనిఖీలు చేపట్టగా 35 కర్ణాటక టెట్రా ప్యాకెట్లు లభించాయి. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

అధైరపడొద్దు.. అండగా ఉంటాం

గాండ్లపెంట: అధైరపడొద్దు.. అండగా ఉంటామని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్ అహ్మద్ పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం ఆయన గొడ్డువెలగల, కటారుపల్లి పంచాయితీల్లో పర్యటించారు. ఇటీవల శిలాఫలకం ధ్వంసం చేశాడని మాజీ ఎంపీపీ తాతం జగన్మోహన్‌పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా మక్బూల్ మాజీ ఎంపీపీ జగన్మోహన్‌ను కలిసి ఘటన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం గొడ్డువెలగలలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ వలంటీర్ వేదవతిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామంలో కార్యకర్త బాబావలీ తండ్రి ఇస్మాయిల్ అనారోగ్యంతో ఉండడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. సాదులవాండ్లపల్లిలో ఇటీవల వివాహమైన రాజప్ప కుమారుడు సదానంద దంపతులను ఆశీర్వదించారు. గొడ్డువెలగల సర్పంచ్ ఆంజనేయులు, తుమ్మలబైలు సర్పంచ్ ఆంజనేయులు, పార్టీ మండల ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, నాయకులు ఇక్బాల్, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వనాథ్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

తనకల్లు: ఈతోడు మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత మేక విశ్వనాథ్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ అన్నారు. మాజీ సర్పంచ్ విశ్వనాథ్‌రెడ్డి (65) స్వగ్రామంలో శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఎస్ మక్బూల్ అహమ్మద్ గ్రామానికి వచ్చి విశ్వనాథ్‌రెడ్డి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్‌రెడ్డి, నల్లచెరవు మండల కన్వీనర్ రవికుమార్‌రెడ్డి, సర్పంచ్ నాగేంద్ర, ఉపాధ్యక్షుడు కొండకమర్ల ముస్తఫా, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాజీ వలంటీర్ వేదవతిని పరామర్శిస్తున్న మక్బూల్ అహ్మద్



విశ్వనాథ్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బీఎస్ మక్బూల్ అహమ్మద్

నల్లచెరువు: సానేవారిపల్లికి చెందిన వైస్ ఎంపీపీ రామలక్ష్మమ్మ బ్రెయిన్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ శుక్రవారం పరామర్శించారు. వైద్యం కోసం రూ.20 వేలు అందజేశారు. అనంతరం పల్లెవాండ్లపల్లి, బోనేపల్లి గ్రామాల్లో పల్లె వెంకటరెడ్డి, జామకాయల రమణారెడ్డి ఏర్పాటు చేసిన తేనేటి విందును స్వీకరించారు. మండల కన్వీనర్ రవికుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ వివాదంలో పోలీసుల పక్షపాతం

- వైఎస్సార్‌సీపీ మద్దతుదారులపై మాత్రమే కేసు



దాల్ మిల్ సూరీ వర్గీయులపై కర్రలతో దాడులు చేస్తున్న సుశీలమ్మ, సాగర్‌రెడ్డి వర్గీయులు(ఫైల్)

పుట్టపర్తి: భూ వివాదం నేపథ్యంలో జరిగిన పరస్పర దాడుల ఘటనలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించారు. ఒక వర్గం నుంచి ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసిన పోలీసులు.. మరొక వర్గం వారి వాదనను, ఫిర్యాదును పరిగణనలోకి తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. అనంతపురానికి చెందిన సుశీలమ్మ, సాగర్‌రెడ్డిలకు కొత్తచెరువుకు చెందిన వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు మహాలక్ష్మి, దాల్ మిల్ సూరీ దంపతుల వర్గీయులకు మధ్య కొత్తచెరువులో భూ వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో ఇటీవల ఇరువర్గాల వారు పరస్పర దాడులు చేసుకున్నారు. అయితే పోలీసులు వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు మహాలక్ష్మి, దాల్ మిల్ సూరీ దంపతుల వర్గీయులకు చెందిన 32 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు 307 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. తమ వారిపై మారణాయుధాలతో దాడిచేసిన వారిపై కేసు నమోదు చేయకుండా అన్యాయం చేశారని వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ఇరువర్గాల వారికి సర్దిచెప్పడానికి వచ్చిన వారిపైనా కేసు నమోదు చేయడం దారుణమని వాపోతున్నారు.

కేసు నమోదు

కదిరి అర్బన్: దాడి ఘటనలో 10 మందిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ అప్‌గ్రేడ్ పోలీసులు తెలిపారు. యర్రదొడ్డి గ్రామానికి చెందిన సాంబశివ అనే వ్యక్తికి మహేశ్వర్‌రెడ్డికి మధ్య దారి విషయం వివాదం నెలకొంది. ఈక్రమంలో మహేశ్వర్‌రెడ్డితో పాటు మరో 9 మంది దాడి సాంబశివపై దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా సాంబశివ అనే వ్యక్తి దాడిచేసి గాయపరిచాడని మహేశ్వర్‌రెడ్డి తల్లి శ్రీదేవి ఫిర్యాదు చేయడంతో అతడిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యుత్ కేబుల్ చోరీ

రొళ్ల: మండల పరిధిలోని హెచ్‌టీ హళ్లిలో రైతులు ముద్దరంగప్ప గారి తిమ్మప్ప (వార్డు మెంబర్) చెందిన వ్యవసాయ బోరుబావికి అమర్చిన 45 మీటర్ల విద్యుత్ కేబుల్ గురువారం రాత్రి అపహరణకు గురైందని బాధిత రైతు వాపోయారు. దాదాపు రూ.7 వేలు నష్టం జరిగిందన్నారు. ఈ ఏడాదిలో మూడో సారి గుర్తు తెలియని వ్యక్తులు కేబుల్‌ను దొంగిలించుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై రొళ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

అమరాపురం: మండల పరిధిలోని మద్దనకుంటకు చెందిన హనుమంతరాయప్ప, శాంతమ్మలు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా కర్ణాటక రాష్ట్రం లక్కనహళ్లి సమీపంలో అదుపు తప్పి గురువారం రాత్రి కిందపడ్డారు. తీవ్రంగా గాయపడిన వారిని బెంగళూరుకు తరలించారు. హనుమంతరాయప్ప పెయింటింగ్ పని చేస్తున్నాడని, పని నిమిత్తం వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు.

కన్యకా పరమేశ్వరికి ప్రత్యేక పూజలు



ప్రసంగిస్తున్న అన్నాజీరావు

కదిరి టౌన్: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పుట్టపర్తికి చెందిన అధ్యాత్మిక ఉపన్యాసకులు అన్నాజీరావు రామాయణం సప్తాహంపై ప్రసంగించారు. పెద్దసంఖ్యలో ఆర్యవైశ్యులు తరలివచ్చారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ధర్మవరం అర్బన్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని న్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ పేర్కొన్నారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం శుక్రవారం విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన బైకు ర్యాలీని మున్సిపల్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ యోగా చేయడం దినచర్యగా మార్చుకోవాలన్నారు. శనివారం క్రీడామైదానంలో జరిగే యోగా కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని సూచించారు. విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకుడు కోళ్లమొరం చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షుడు గాజుల సురేష్, సభ్యులు చంద్రశేఖర్, టి.చంద్రశేఖర్‌రెడ్డి, ఓబుళయ్య, ప్రభాకర్‌రెడ్డి, మాధవ్, జుజార్ రఘు, కేశవరెడ్డి, శేషు, సుబ్రహ్మణ్యం, నాగార్జున, అక్కులప్ప, సూరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

ప్రశాంతి నిలయం: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారంపుట్టపర్తి సమీపంలోని ఆర్‌వీజె పెట్రోల్ బంక్ వద్ద యోగా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈమేరకు ఆర్డీఓ సువర్ణ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమంలో పుట్టపర్తి డివిజన్‌లోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రజలు పాల్గొనాలని కోరారు.



బైకు ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్

పుట్టపర్తి టౌన్: ప్రతి ఒక్కరూ యోగా సాధన అలవర్చుకోవాలని మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో అధికారులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఉజ్వల ఫౌండేషన్ వద్ద ఉదయం 6 నుంచి 8గంటల యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

యోగాంధ్ర విజయవంతం చేద్దాం

చెన్నేకొత్తపల్లి: యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మండల ప్రత్యేక అధికారి మురళీధర్ పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సచివాలయాల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజలు యోగా కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. చెన్నేకొత్తపల్లిలోని జెడ్పీ హైస్కూల్‌లో యోగాంధ్ర కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ బాలక్రిష్ణుడు, తహసీల్దార్ సురేష్ కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సూచనలిస్తున్న మండల ప్రత్యేక అధికారి మురళీధర్

గోవిందు సేవలు వెలకట్టలేనివి

కనగానపల్లి: సాధారణ బదిలీపై అనంతపురం వెళ్తున్న మండల గ్రంథాలయాధికారి గోవిందును శుక్రారం స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో సర్పంచ్ అంకె రామక్రిష్ణ మాట్లాడారు. గోవిందు సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ప్రజాప్రతినిధులు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది గోవిందును పూల మాలలు, శాలవాలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి నాగమణి, ఉపాధ్యాయులు మంజునాథ్, శ్యామలదేవి, బాబ్జి, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

మండలంలోని మామిళ్లపల్లి కేఆర్ఆర్ జెడ్పీ పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు శివారెడ్డి, నాగరాజు, ఆంజనేయులును స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు సన్మానించారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. విద్యాభివృద్ధి కోసం వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ శివయ్య, హెచ్ఎం స్నేహలత, పీడీ శివారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గ్రంథాలయాధికారి గోవిందును సన్మానిస్తున్న దృశ్యం

పుస్తకాల అమ్మకాలను అరికట్టాలలి

కదిరి అర్బన్: పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో పుస్తకాల అమ్మకాలను అరికట్టాలని ఏబీవీపీ నాయకులు కోరారు. ఈమేరకు శుక్రవారం వారు ఎంఈఓ చెన్నకృష్ణకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో చిల్లర దుకాణాలను తలపిస్తున్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. నాయకులు వాసుదేవ్, అఖిల్,విజయ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.